విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 13 జూన్ 2024 8పేజీలు

తిరుమలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

నేడు కుటుంబ సమేత శ్రీవారి దర్శనం - సాగర స్వాగతం పలికిన టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం

విశాలాంధ్ర - తిరుమల : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు అదే రోజు బుధవారం రాత్రి వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి తిరుమలలో బస చేసి గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. శ్రీ పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలోని శ్రీ గాయత్రి నిలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పుష్పగుచ్చాలు అందించి సాగర స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి ఉదయం 7:30 గంటలకు నేత్ర దర్శనం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుంటారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం మొట్ట మొదటి సారిగా తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా విచ్చేశారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి నారా లోకేష్ ఉన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండోమెంట్స్ కరికాల వలనన్, డిఐజీ షిమోషి, తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ప్రవీణ్ కుమార్, షన్మోహన్, తిరుపతి ఎస్పి హర్ష వర్ధన్ రాజు, ఎమ్మెల్యే లు బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్తి నాని, జెసి చిత్తూరు శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాజు యాదవ్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి లలో 1550 మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు.

పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

- బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు

విశాలాంధ్ర -చిత్తూరు : బాల కార్మికుల నిర్మూలన వ్యవస్థ పట్ల పోరాటం ఒక యుద్ధంగా అందరం ఒక సంకల్పం తో పని చేయాలని శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ పేర్కొన్నారు.

2లో

వైసీపీ సర్పంచ్ భర్తపై

టీడీపీ కార్యకర్తల దాడి

- తల, భుజంపై తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చేరిక
- పట్టపగలు నడిరోడ్డుపై కర్రలతో చావ బాదిన వైనం
- బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పిన చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజక వర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులపై టీడీపీ కార్యకర్తల దాడులు కొనసాగుతూనే వున్నాయి. తాజాగా తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచాయతీ సర్పంచ్ లీలావతి భర్త, వైసీపీ సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణపై బుధవారం అదే గ్రామ పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్తలు కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. బాధితుని సమాచారం మేరకు.. తిరుపతి నుంచి రణధీరపురంకు తన ద్విచక్రవాహనంపై వెళుతుండగా డీమార్ట్ సమీపంలో తన వాహనానికి కారు అడ్డుపెట్టి అందులో నుంచి దిగిన ఇద్దరు వ్యక్తులు అందరూ చూస్తుండగానే కర్రలతో చితకబాదారు. దీంతో భుజాలు, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలైన లక్ష్మీ నారాయణ స్పృహ తప్పి కింద పడటంతో దుండగులు వదిలిపెట్టి వెళ్లారు.

అంగరంగ వైభవంగా సీఎం ప్రమాణస్వీకారం

గూడూరులో భారీ ఎల్ఈడీ స్క్రీన్ పై తిలకించిన ప్రజలు - టవర్ క్లాక్ సెంటర్లో బాణా సంచా, భారీ అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకారం సందర్భంగా గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రజలు తిలకించేందుకు భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానుల కేరింతలతో సందడి వాతావరణం నెలకొంది. టిడిపి నాయకులు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో టిడిపిని గెలిపించారన్నారు. రాష్ట్రాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ని ప్రజలు ఆశీర్వదించారన్నారు. ఆయన ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానాజీ, పులిమి శ్రీనివాసులు, సోమిశెట్టి చెంచురామయ్య, శివకుమార్, లీలావతి, మట్టం శ్రావణి, అమరయ్య నాయుడు, చంద్రనీల్, నయీం, సునీల్, వెంకటేష్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలికి అంజూరు రాజీనామా

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవికి అంజూరు తారక శ్రీనివాసులు బుధవారం రాజీనామా చేశారు. ఈయనతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు అందరూ రాజీనామా చేసి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావుకు అందజేశారు. ఏపీలో ప్రజాతీర్పును గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అంజూరు తారక శ్రీనివాసులు ఈ సందర్భంగా తెలిపారు. తనకు ఇంతకాలం సహకరించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది, ముక్కంటి భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. తన హయాంలో చేసిన అభివృద్ధి పనులు గురించి ఆయన వివరించారు.

పిల్లలు పనిలో కాదు

బడిలో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) బుధవారం స్థానిక గాంధీ సర్కిల్ నందు జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావు తో కలసి అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ జెండా ఊపు ర్యాలీని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభించడం జరిగింది, కేవలం ర్యాలీ తోనే బాల కార్మి కుల నిర్మూలన జరుగుతుందని అనుకోవడం సరికాదని, బాల కార్మికుల నిర్మూలన వ్యవస్థ పట్ల పోరాటం ఒక యుద్ధంగా అందరం ఒక సంకల్పం తో పని చేయాలవలసిన బాధ్యత అందరి పై ఉందన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 12 న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో వందకు వంద శాతం బాల కార్మకులు లేకుండా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన పెంచాలసిన బాధ్యత కూడా మన పై ఉందన్నారు. 14 సంవత్సరంలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవ్యతిరేకమన్నారు.పిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 14 సంవత్సరం లోపు పిల్లలు పనులలో ఉంటే వారిని గుర్తించి బడిల లో చేర్పించాలన్నారు. పిల్లలను బాల కార్మికులుగా పనిలో పెట్టుకుంటే చట్టవ్యతిరేకమని అలాంటి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.14 సవత్సరాల లోపు పిల్లలు బడి మానివేయకుండా చూడాలని, పిల్లలు పనిలో కాదు,బడి లో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా ఇంఛార్జి అధికారి కె. ఓంకార్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ కమిషనర్, విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా లో జూన్ 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకూ బాల కార్మిక వ్యతిరేక మాసం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఈ వ్యవస్థను ప్రోత్సహించిన వారికి జరిమాన జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.అనంతరం బాల కార్మిక వ్యవస్థ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ జెండా ఊపు ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ చర్చి వీధి, పొన్నెమ్మ గుడి వీధి,పాత బస్టాండు ద్వారా గాంధీ విగ్రహము చేరుకొంది,ఈ ర్యాలీ లో బాల కార్మిక వ్యవస్థ కు వ్యతి రేకం గా పిల్లలు పనిలో కాదు బడీలో ఉండాలి,పిల్లల చదువు తోనే వారి అభివృద్ధికి బాటలు,పిల్లలను పనిలో పెట్టుకుంటే నేరం, అందరు పిల్లలను చదివించాలోనే నినాదాలు చేస్తు ర్యాలీసాగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నాగమణి, పిల్ల సంరక్షణ అధికారి శివ కుమార్,డి ఈ ఓ ఆఫీస్ నుండి అజేయ కుమార్ రెడ్డి ,రోప్ స్వచ్ఛంద సంస్థ నుండి ధనశేఖర్, అంగన్ వ్వాడి కార్యకర్తలు, కార్మికులు, పార లీగల్ వలంటర్స్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల దాడి

(మొదటి పేజీ తరువాయి) సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు అతనిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీనారాయణపై దాడి జరిగిందని తెలుసుకున్న వెంటనే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రుయా ఆసుపత్రికి చేరుకుని బాధితునికి మెరుగైన వైద్యం అం దించాలని అక్కడి వైద్యులను కోరారు. అనంతరం అత`నిపై పట్టపగలు దాడి చేసి గాయాలపాలు చేసిన వారిని వదిలిపెట్టవద్దని పోలీసు అధికారులకు విన్నవించారు. అనంతరం బాధితునికి అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో చేరిన లక్ష్మీనారాయణ నుంచి ఫిర్యాదు స్వీకరించిన అవుట్ పోస్ట్ పోలీసులు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం పంపించారు. వరుస దాడులతో భయానక వాతావరణం సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నుంచి చంద్రగిరి నియోజకవర్గంలో వరుస దాడులు జరుగుతుండగా గ్రామీణ ప్రాంతాల్లో భయానక వాతావరణం చోటు చేసుకుంది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒంటరిగా బయటకు రావడానికి ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ కార్యకర్తలు రెచ్చిపోయి కర్రలు, ఇనుప చువ్వలతో దాడి చేస్తుండటం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజలు తెలుగుదేశంకు అధికారం ఇచ్చింది మంచి చేయడానికి తప్ప ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలను చావగొట్టడానికి కాదంటూ పలువురు వైసీపీ నాయకులు హెచ్చరించారు. దాడి చేస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేయకుండా వదిలేస్తుండటం వల్లనే వరుస దాడులు కొనసాగుతున్నట్లుగా చెప్పారు.

బంగారమ్మకు

ముక్కంటి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా బంగారమ్మకాలనీలో వెలసిన బంగారమ్మ అమ్మవారికి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. బంగారమ్మ జాతరను పురస్కరించుకుని ప్రతియేటా శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ యేడాది కూడా ముక్కంటి ఆలయం తరపున పట్టు వస్త్రాలు అందించారు. ఈ పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తి నూతన శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు తీసుకెళ్లారు. బంగారమ్మ ఆలయ పండితులు వీరికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి పట్టువస్త్రాలు తీసుకున్నారు. పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం బంగారమ్మ అమ్మవారిని బొజ్జల రిషితారెడ్డి దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు ఈమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది . ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం చంద్రబాబు నాయుడు గన్నవరం విమానాశ్రయం నుండి గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం కు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఆయనకు నూతన ఎమ్మెల్యేలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ టిడిపి నాయకులు జిల్లా అధికారులు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనార్థమై తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

పండుగ వాతావరణాన్ని సంతరించుకున్న ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని మండల పరిషత్ కార్యాలయము, తాసిల్దార్ వారి కార్యాలయము, తెదేపా పార్టీ కార్యాలయము పండుగ వాతావరణాన్ని సంత రించుకున్నాయి, నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైనందువలన ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలంకరణలతో మామిడి తోరణాలతో ముగ్గులతో అలంకరించి పండుగ వాతావరణన్ని సృష్టించి అట్టహాసంగా ముస్తాబు చేశారు.

మొక్కులు తీర్చుకున్న మునిరాజశ్రీరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో బుధవారం తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాళెంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు మునిరాజశ్రీరెడ్డి అలియాస్ చిట్టెమ్మ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె సాంబయ్యపాళెంలోని గ్రామ దేవత చెల్లెమ్మకు 101 కొబ్బరికాయలు కొట్టారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం సాధించి... నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలంటూ తాను చెల్లెమ్మ దేవతకు మొక్కుకున్నానని... తన కోరిక నెరవేరడంతో మొక్కులు తీర్చుకున్నామని చిట్టెమ్మ తెలిపారు. మొక్కులు అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి

నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం



విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం అనంతరం మొట్ట మొదటి సారిగా తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్ర యానికి బుధవారం రాత్రి 7.35 గం.లకు కుటుంబ సమేతంగా చేరుకున్న ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి గారి వెంట మంత్రి నారా లోకేష్ గారు ఉన్నారు.ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండోమెంట్స్ కరికాల వలనన్, డిఐజీ షిమోషి, తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ప్రవీణ్ కుమార్, షన్మోహన్, తిరుపతి ఎస్పి హర్ష వర్ధన్ రాజు, ఎమ్మెల్యే లు బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్థి నాని, ఆరణి శ్రీనివాసులు, జెసి చిత్తూరు శ్రీనివాసులు, టీటీడీ జే ఈ ఓ గౌతమి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తదితరులు ముఖ్య మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రాత్రి 07.55 గం.లకు రేణిగుంట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన తిరుమలకు శ్రీవారి దర్శనార్థం బయల్దేరి వెళ్లారు. రేపు ఉదయం 7.30 గం.లకు తిరుమల శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకోనున్నారు.

సీఎం ప్రమాణ స్వీకారాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై వీక్షించిన చిత్తూరు వాసులు

విశాలాంధ్ర –చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ సీఎంగా నారా చంద్రబాబు నాయుడు గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని గాంధీ కూడలి వద్ద ఏర్పాటుచేసిన పెద్ద ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజలు వీక్షించారు. సీఎం ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. నగరపాలక కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నగరంలో గాంధీ కూడలి వద్ద భారీ ఎల్ఈడీ తెరను ఏర్పాటు చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని ఈ భారీ ఎల్ఈడి తెరపై స్థానిక ప్రజలు, అభిమానులు ఆసక్తిగా తిలకించారు. తమ అభిమాన నేతలు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా ప్రమాణ స్వీకార చేస్తున్న సమయంలో చప్పట్లు, ఈలలతో సందడి చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక ఆధ్వర్యంలో గాంధీ కూడలి, నగరపాలక కార్యాలయాన్ని విద్యుత్ దీపాలు, పచ్చ తోరణాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. నగరపాలక అధికార యంత్రాంగం కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రమాణస్వీకారం వీక్షించిన వెలంపాడు వాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేశనపల్లెలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని శ్రీకాళహస్తి మండలం వెలంపాడు వాసులు ఎల్ఈడీ తెర ద్వారా తమ గ్రామంలో వీక్షించారు. అలాగే ఈ శుభదినం పురస్కరించుకొని గ్రామస్తులు, టీడీపీ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు పరస్పరం అభినందనలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మోటుపల్లి మునికృష్ణమనాయుడు, పుల్లూరు మనోహర్ రెడ్డి, బూత్ కన్వీనర్ మోటుపల్లి అమర్నాథ్, టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరు ప్రభాకర్, వల్లూరు వంశీ కృష్ణ, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు కిలారి మోహనకృష్ణ, సుబ్బరామయ్య, కిలారి వాసు, రామకృష్ణ, ఆలం వెంకటకృష్ణ నాయుడు, సుదర్శన నాయుడు, రత్నం, గంగాధరం, మల్లిఖార్జున్ నాయుడు, చెంచయ్య, హరి, హేమంత్, శ్రావణ్, హేమంత్, ధర్మయ్య, చిన్నయ్య, తుంగ వెంకటసుబ్బయ్య, మల్లవరం వెంకటయ్య, మల్లవరం వెంకటరత్నం, శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం సాధించి.... నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, జనసేనాని పవన్ కల్యాణ్, బీజేపీ నేత సత్యకుమార్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయడంతో బుధవారం బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు చేసుకొని ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కూటమి విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ఏర్పేడు మండల అధ్యక్షులు ఈగల బాలాజీ, మండల ఉపాధ్యక్షులు లింగా బత్తిన గోపాల్, కిరణ్ మణి, వీరస్వామి ఆచారి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు పుణ్యం ఢిల్లీ కుమార్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యరాలు ఉమా సింగ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బాలగురవయ్య యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీవీ అమర్నాథ్, పగడాల ప్రతాప్, శ్రీపురం సుధాకర్, మునిస్వామి రెడ్డి, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు ,మణి యాదవ్, బద్రి నారాయణ, మురళి, ఒంటరి వెంకటేష్, రాజా, సీమాల సుబ్రహ్మణ్యం, జనసేన సభ్యులు అడిగిన వేణుగోపాల్ నాయుడు, టిడిపి సభ్యులు సుబ్బరామయ్య, సింగ్, యువ మోర్చా సభ్యులు రవి రాయల్, బిందు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపల్లి అటవీ ప్రాంతంలో 107ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రకాశం జిల్లా కొమరోలు మండలం, చింతలపల్లి అటవీ పరిధిలో 107 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు అధికారులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో కడప సబ్ డివిజన్ ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ నరేష్ టీమ్ కడప నుంచి కూంబింగ్ చేపట్టింది. సమీపంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేపట్టింది. కడప నుంచి కొమరోలు చేరుకుని, అక్కడ చింతలపల్ల అటవీ ప్రాంతంలో తనిఖీ చేస్తుండగా, సోమవారం రాత్రి భైరవస్వామితిప్ప వద్ద ఒక ఆటో, ఒక మోటారు సైకిలు అనుమానాస్పదంగా కనిపించాయి. వాటిని చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా, కొంతమంది అక్కడ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే వారిలో ఇద్దరిని టాస్క్ ఫోర్సు సిబ్బంది పట్టుకోగలిగారు. వారిని తెలంగాణ రాష్ట్రం కేవీ రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు చెందిన రాజేంద్రన్ కుమార్ (41), ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం, గడికోటకు చెందిన వాసం వెంకటసుబ్బయ్య(43)లుగా గుర్తించారు. వారి నుంచి ఆటోలో లోడ్ చేస్తున్న 107ఎర్రచందనం దుంగలు, ఒక లగేజి ఆటో, మోటారు సైకిల్, 3సెల్ ఫోన్లు, రూ.30,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి బుధవారం కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. అడవుల్లోకి పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై ఎస్పీ పీ. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి లోతైన విచారణ చేపడుతున్నామని, సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి రివార్డులకు సిఫారసు చేస్తున్నట్లు చెప్పారు.

ముక్కంటికి తల నీలాలు సమర్పణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో బుధవారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కిరణ్ అనే టీడీపీ కార్యకర్త శ్రీకాళహస్తీశ్వరస్వామికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నాడు. తాను మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అభిమాని అని... శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం సాధించి... నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ముక్కంటికి తల నీలాలు సమర్పిస్తానని మొక్కుకున్నానని... తన కోరిక నెరవేరడంతో స్వామివారికి తల నీలాలు సమర్పించినట్లు కిరణ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 58వ బూత్ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు.విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ఉదయం 11:27 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు.రాష్ట్ర గవర్నర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేయించారు.చంద్రబాబుతో పాటు నారా లోకేష్,పవన్ కళ్యాణ్ తదితర రాష్ట్ర మంత్రులు కూడా ప్రమాణం చేశారు.పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనగా కేంద్ర మంత్రులు,సినీ ప్రముఖులు పలువురు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ప్రసారమైన చంద్రబాబు పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు,డ్వాక్రా సంఘం మహిళలు,అధికారులు తిలకించారు.

కచ్చపిలో సి.ఎం. ప్రమాణ స్వీకార ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించిన ప్రజలు

విశాలాంధ్ర –తిరుపతి : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని పెద్ద తిరుపతి ప్రజలు వీక్షించారు. నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదేశాల మేరకు కచ్చపి ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లను అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, పలువురు రాజకీయ నాయకులు కచ్చపి ఆడిటోరియం కు చేరుకున్నారు. ఆడిటోరియం నందు ఏర్పాటు చేసిన పెద్ద ఎల్.ఈ.డి.స్క్రీన్ మీద ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం వేల సంబరాల్లో మునిగితేలిన ఎన్డీఏ కూటమినేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో భారీ మెజార్టీతో 164 స్థానాల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ఎన్డీఏ కూటమి తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ తరఫున ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పలువురు శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ ఎండే కూటమి నాయకులు కార్యకర్తలు పట్టణంలో సంబరాల్లో మునిగి తేలడం జరిగింది సంబరాల్లో భాగంగా పట్టణంలోని తూర్పు మృగసాల నుండి ఎంపీ రోడ్డు మీదుగా గోకుల్ సర్కిల్ వరకు భాను సంచులు పేలుస్తూ బళ్లారి డ్రమ్స్ నడుమ కేకలు పెడుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జై చంద్రబాబు జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు డాన్సులు చేస్తూ ఉత్సాహంతో. ఊగిసలాడడం జరిగింది స్వీట్లు పంచుకొని కేకులు కోస్తూ సంబరాలు చేసుకున్నారు అదే విధంగా జై తెలుగుదేశం జై జనసేన తోనే రాష్ట్ర అభివృద్ధి అంటూ కేరింతలు పెట్టడం జరిగింది తెలుగుదేశం పార్టీ జనసేన జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని మా సంబరాలు అడ్డుకోవడానికి కుళ్ళు కుతంత్రాలు చేసే నేతలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఏదేమైనా ప్రమాణస్వీకార విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్స మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్,తహసిల్దారు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు.విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ఉదయం 11:27 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు పదవి ప్రమాణం చేశారు.రాష్ట్ర గవర్నర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేయించారు.చంద్రబాబుతో పాటు నారా లోకేష్,పవన్ కళ్యాణ్ తదితర రాష్ట్ర మంత్రులు కూడా పదవీ ప్రమాణం చేశారు.పదవి ప్రమాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనగా కేంద్ర మంత్రులు,సినీ ప్రముఖులు పలువురు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు పదవి ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ప్రసారమైన చంద్రబాబు పదవి ప్రమాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు, డ్వాక్రా సంఘం మహిళలు,అధికారులు తిలకించారు. విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద ఉదయం 11 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై పదవి ప్రమాణ స్వీకార మహోత్సవంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివయ్య, జూనియర్ అసిస్టెంట్ అయ్యప్ప,వీఆర్వో ఇళయరాజ వైయస్సార్ క్రాంతి పదం సిని పయని తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నగారిపల్లిలో ప్రమాణ స్వీకార సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ఎన్డీఏ కూటమి తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ మండలంలోని ప్రసన్న గారి పల్లెలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకొని గ్రామస్తులు అన్నదానం చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు అదేవిధంగా గ్రామంలో జై చంద్రబాబు జై పవన్ కళ్యాణ్ జై తెలుగుదేశం జై జనసేన అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

వైసీపీ ఓటమితో అనారోగ్యం పాలైన అభిమాని

- ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి వచ్చిన చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట హరిజనవాడకు చెందిన ఆర్.వేల్ మురగయ్య ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేశారు.ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మల్లంగుంటలో పార్టీ కార్యకర్తగా వున్నారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో పోలింగ్ ఏజెంట్ గా కూడా వెళ్లారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల ఎనలేని అభిమానం పెంచుకున్నారు.అయితే ఎన్నికల కౌంటింగ్ రోజున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చవిచూడటం, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఓటమిని తట్టుకోలేక షాక్ కు గురై కింద పడగా ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి మెదడులో రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారించి తగిన వైద్యం అందించారు.వారం రోజులు చికిత్స పొందిన తర్వాత ఇంటికి తీసుకువచ్చారు.చెవిరెడ్డి పరామర్శ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని మురగయ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి బుధవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. దేవుని దయతో మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుందని, మనందరికీ మంచి జరుగుతుందని మనోధైర్యం కలిగిస్తూ ఓదార్చారు.

చంద్రబాబు పదవి ప్రమాణంతో ఆంధ్రప్రదేశ్లో నవశక పరిపాలనకు నాంది

ఇక రాష్ట్రం, నగరి నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది

నగిరి రూపురేఖను మార్చే నాయకుడు గాలి భాను ప్రకాష్ : జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్.రాష్ట్ర.ముఖ్య మంత్రి వర్యులుగా నారా.చంద్రబాబునాయుడు నాలుగోసారి పదవి ప్రమాణం చేసిన సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు. వెనకబడిపోయిందనివైసీపీ ప్రభుత్వంలో ఏ సామాజిక వర్గం కూడా సంతృప్తిగా లేదని, ముఖ్యంగా ప్రతి పేదవాడు వైసిపి ప్రభుత్వం పెంచిన వస్తువులు కట్టలేని దీనస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు నేడు చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారంతో నేటితో ప్రజలు కష్టాలు తీరిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నగిరి లో గాలి భాను ప్రకాష్ గారు ప్రజారంజక పరిపాలన అందిస్తాడని, నగిరిలో మరమగ్గ కార్మికులకి, రైతులకు, మామిడి రైతుల కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి పరిపాలన అందిస్తాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డిఎన్ గణేష్, పుత్తూరు పట్టణ తెలుగు యూత్ అధ్యక్షులు బి.ఎస్ హరి, మున్సిపల్ కౌన్సిలర్ కేశవాచ్చారి,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నబీ మస్తాన్, నాయకులు బిఆర్ మురళి, విక్కీ రాయల్,కాజాఫీర్, చాను, లక్ష్మీపతి పుత్తూరు పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆదుసుమల్లి నవీన్, పుత్తూరు పట్టణ అధికార ప్రతినిధి జి బాబు, టీడీపీ రాష్ట్ర ఎన్నికల క్షత్రియ డైరెక్టర్ అయ్యప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పయ్య,జిల్లా బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్, విద్యాసాగర్,చిదంబరం, పుత్తూరు పట్టణ బీసీ సెల్ కార్యదర్శి బాలాజీ,భరత్,బావాజీ, హేమంత్, చిరంజీవి, సంతోష్, మురగేష్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తడలో వాడవాడలా టిడిపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర - తడ : చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా తడ మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా తడలో వాడవాడలా టిడిపి కూటమి నాయకులు భారీ కేకలను కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది తడ దళితవాడలో స్థానిక టిడిపి నాయకులు నారా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ కేకులు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు జై తెలుగుదేశం , జై చంద్రబాబు జై పవన్, జై నెలవల విజయశ్రీ అంటూ నినాదాలు చేశారు ఈ క్రమంలో పిల్లి చెల్లయ్య, కొమ్మల మునుస్వామి , షోడవరం ఎల్లయ్య, ఈశ్వరయ్య, మునిరాజా ,తొండా సురేష్,విష్ణు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారాన్ని మండల కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు

విశాలాంధ్ర - తడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడు పదవి ప్రమాణాన్ని వీక్షించేందుకు తడ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేపట్టారు . దీంతో మండలంలోని అన్ని శాఖల అధికారులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా పదవీ ప్రమాణ దృశ్యాలను వీక్షించారు . తడ మండల ప్రజా పరిషత్ మండల అభివృద్ధి అధికారి ఏ వీ మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రమాణ స్వీకారస్వం వేల పాడి రైతులకు అన్నదానం

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి నాయకులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకార పండుగ వేళ పట్టణంలోని మార్కెట్ కమిటీ ప్రాంతంలో ప్రతి బుధవారం జరుగు ఎద్దుల సంతకు వచ్చే సుమారు 3000 మంది పాడి రైతులకు టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని అధికారంలోకి రావడం జరిగిందని ఎంతోమంది కార్యకర్తల కృషితో ఈరోజు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతున్నదన్నారు అందులో భాగంగా రైతన్నలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులు ముందుకు వెళ్లడం జరుగుతుందని వారి అడుగుజాడల్లో మేము కూడా నడుస్తూ ప్రజాసేవ చేయడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణంరాజు హరిరాజు జ్యోతిరాజు జగదీశ్వర రాజు మధుసూరి మహేష్ నాగ భాస్కర్ రాజు చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మద్యం బాబుల ఆగడాలు

కారు ఆపి బీరు బాటిల్‌తో దాడి పగిలిన కారు అద్దం

తృటిలో తప్పిన ప్రమాదం - పోలీస్ స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

విశాలాంధ్ర - గూడూరు : మద్యం బాబుల ఆగడాలు రోజు రోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ఎర్టిగా కారుపై మద్యం మత్తులో ముగ్గురు గుర్తు తెలియని యువకులు దాడి చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు బుధవారం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం మేరకు పుత్తూరు నుండి గూడూరులో బంధువులను కలిసేందుకు వెంకటగిరి మీదుగా ఎర్టిగా కారులో చెరుకూరు చంద్రశేఖర్ బయల్దేరారు. మార్గమధ్యంలో కందలి రోడ్డుపై గుర్తు తెలియని యువకులు పూటుగా మద్యం సేవించి కారును ఆపి బీర్ బాటిళ్లతో కారు అద్దాలను పగులగొట్టారు. వెంటనే బైక్ పై పారిపోయారు. దీంతో అర్ధరాత్రి నెమ్మదిగా కారు నడుపుకుంటూ చంద్రశేఖర్ గూడూరుకు చేరుకున్నారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు గట్టి నిఘా ఉంచి మద్యం సేవించి అల్లర్లు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా పోలీసు ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

వైసిపి కౌన్సిలర్ పై

టిడిపి మాజీ కౌన్సిలర్ దాడి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడంతో ప్రమాణ స్వీకార స్వవేల ముద్దప్ప సర్కిల్ నుండి గోకుల్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టిన 31వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ దేశాధి ప్రకాష్ వారి కుటుంబ సభ్యులు ర్యాలీగా వెళుతుండగా పక్కనే ఉన్న 31వ వార్డు వైసిపి కౌన్సిలర్ కొండవీటి నటరాజుపై దాడి చేసి గాయపరచడం జరిగింది ఇరువర్గాల మధ్య ఘర్షణ ఏర్పడడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరి ఇరువర్గాలను చెదరగొట్టడం జరిగింది కౌన్సిలర్ నటరాజు తనపై దాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది టిడిపి అధికారంలోకి రాగానే టిడిపి శ్రేణులు ఎక్కడ చూసినా వైసీపీ శ్రేణులపై దాడులకు దిగుతూ కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం...

తుమ్మలగుంటలో టీడీపీ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో టీడీపీ నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి,బిరుదాల క్రిష్ణా రెడ్డి, దొడ్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బుధవారం సంబరాలు చేసుకున్నారు. తుమ్మలగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో చంద్రబాబు,పులివర్తి నాని ఫోటోలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, కేక్ కట్ చేసి, బాణ సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్య్ర కమ లో టీడీపీ నాయకులు ఓ.కేశవులు శెట్టి,బి.వేణుగోపాల్ రెడ్డి,కె.శ్రీనివాసులు,జి.రాజా నాయుడు ,కె.రేవంత్ రెడ్డి,ఎన్.గురవారెడ్డి,విజయ కుమార్,వి.జయచంద్రా రెడ్డి,కె. వరదరా జులు, అయ్యప్ప,పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రంజిత్ కుమార్ కుమార్తె వేదశ్రీ 4వ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, అనాథలకు భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, యెద్దు భాస్కర్, కార్యవర్గ సభ్యులు పిడి. కరిముల్లా, కేఆర్ఎం, మాముడూరు రాఘయ్య, రాము, కోట వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి పెంచలయ్య, సంచి మునిప్రసాద్, కృష్ణా రెడ్డి, నాగరాజు, యశ్వంత్, సతీష్, కార్య నిర్వాహకురాలు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం పై సంబరాలు

విశాలాంధ్ర-కోట: మండల పరిధిలోని విద్యానగర్ లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునా యుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేపడుతున్న సందర్భంగా టిడిపి నాయకులు వాకా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టడం రాష్ట్ర అభివృద్ధికి శుభ సూచకమన్నారు.అనంతరం టీడీపీ,జనసేన, బీజేపీనా యకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి, పలువురు అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

చేయూత అనాథాశ్రమంలో విద్యార్థులకు అన్నదానం,స్కూలు కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - నాయుడు పేట : చిట్టమూరు మండలం చిల్లమూరు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ యువనాయకులు అరిగెల నాగార్జున బుధవారం తన కుటుంబ సభ్యులతో కలసి, నాయుడుపేట పట్టణంలోని చేయూత చిన్నపిల్లల అనాథఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎన్డీఏ కూటమి అత్యధిక మెజారిటీ సాధించి,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు,పెన్నులు,జామెంట్రీ బాక్స్,స్కూల్ బ్యాగ్ లను స్కూల్ కిట్స్ రూపంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దిలీప్ కుమార్,అరిగెల భవాని,సంయుక్త,శ్రీవల్లి, ఆశ్రమం నిర్వాహకులుతొప్పాని కృష్ణయ్య,ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జిఎస్. రాయలు సెంటర్లో టిడిపి సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయు సందర్భంగా గూడూరు 4వ క్లస్టర్ పరిధిలోని 18వ యూనిట్ ఇన్ ఛార్జ్ ఎండి. అబ్దుల్ రహీం సూచనల మేరకు గూడూరు రెండవ పట్టణం జీఎస్. రాయలు సెంటర్లో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ బాబు, ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. గూడూరు ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన పాశిం సునీల్ కుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర గౌడ్, అబ్దుల్ రూఫ్, హరిబాబు, కేశవ్, శంకర్, స్వామి, రమేష్, కార్తీక్, అశోక్, సరస్వతమ్మ, సుమతి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు చోటుచేసుకున్నాయి. పోలీసులు వివరాల మేరకు తడ మండలం మెట్ట కంద్రి గ్రామానికి చెందిన బెల్లంకొండ చంద్రశేఖర్, చెంగయ్యలు మోటార్ సైకిల్ లో తడ కంద్రిక నుండి నాయుడుపేట వైపు మోటార్ సైకిల్ లో వెళుతుండగా డివైడర్ పైనుండి సడన్గా ఆవు రావడంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి ఆవును ఢీకొంది. ఈ ప్రమాదంలో బెల్లంకొండ చంద్రశేఖర్, చెంగయ్య లకు తీవ్ర గాయాలు చోటుచేసుకున్నాయి. గాయపడిన వాడిని చికిత్స నిమిత్తం 108 లో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు తరలించినట్లు సమాచారం. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు ఇరువురు మృతిచెందారు. వారి కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ కు చెందిన జ్యోతి గోయల్ (34),అతని భార్య ఆశిష్ గోయల్ (30) వారి కుమారుడు సుశీల్ గోయల్ (7) లు బెంగుళూరు నుండి శ్రీవారి దర్శనార్థం కారులో తిరుమలకు వెళ్తుండగా పాకాల మండలం గాదంకి వద్ద రాదారు సమీపంలో పూతలపట్టు – నాయుడుపేట జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటైనర్ ను వేగంగా వెనకనుంచి ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జయింది. ఈ సంఘటనలో జ్యోతి గోయల్, ఆశిష్ గోయల్ లు అక్కడికక్కడే మృతి చెందగా సుశాల్ గోయల్ తీవ్రంగా గాయపడ్డాడు ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాలుడిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. ఈ సంఘటనపై పాకాల ఎస్ఐ మహేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర -పాకాల : గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం పాకాల మండలంలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాకాల మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ బంధార్లపల్లి సమీపంలో గల వెంకట్రాయని చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నదన్న సమాచారం మేరకు పాకాల పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి హత్య గావించబడ్డాడు . అతడిని రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు మృతుడు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని అతని వద్ద అంతకుమించిన ఆధారాలు ఏవి లభించలేదని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీఈఏపీ సెట్‌లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉన్నత విద్యామండలి వారు మంగళవారం విడుదల చేసిన ఏపీఈఏపీ సెట్ లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ఏ. వినయ్ కు 1059, డి. మునిచిత్ర 3,824, పి.ఊర్మి 8,503, ఎస్.భార్గవి 8,943 ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుద్లూరు మయూర్ పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించారు. ఎంజీఎం విద్యాసంస్థలు డిజిటల్ విధానంలో బోధించడం, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే సాధన చేయించడం రా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని ఈ సందర్భంగా మయూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

నరేంద్రమోదీకి స్వాగతం పలికిన వినుత

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన భారత ప్రధాని నరేంద్రమోదీకి గన్నవరం విమానాశ్రయంలో బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ ఛార్జి వినుత కోట స్వాగతం పలికారు. వరుసగా మూడవ పర్యాయం ప్రధాని బాధ్యతలు చేపట్టిన మోదీకి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈమెతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గవర్నరు అబ్దుల్ నజీర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పాల్గొన్నారు.

9వ వార్డులో టిడిపినేతల సంబరాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం సాధించి.... నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో బుధవారం టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తొమ్మిదో వార్డు నందు మాజీ కౌన్సిలర్ సుప్రజ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు చేసుకొని ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కూటమి విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నేటి నుండి ఆంధ్రప్రదేశ్ కు స్వర్ణ యుగం ప్రారంభమైందని అనుభవజ్ఞుడు విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర సుభిక్షంగా సంక్షేమం పాలన సాగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు టిడిపి యువత, మహిళా నేతలు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్వేటినగరం, కెఎం పురంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం, కెఎం పురం గ్రామాలలో నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణ అధ్యక్షులు జగన్నాథం, సీనియర్ నాయకులు వాసదేవరెడ్డి, నటరాజు, కుమార్ మొదలి, నడింపల్లి యువరాజ్, నమేష్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ముందుకు పోతుందని వివరించారు. సీఎం చంద్రబాబు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున ఎన్నినాదాలు చేశారు. అదేవిధంగా కేఎం పురం గ్రామంలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు బాణా సంచాలు పేల్చి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ధనంజయరాజు, సోమశేఖర్ యాదవ్, జనసైనికులు ఎం సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చెందుతుందని,అదేవిధంగా మంచి భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణామూర్తి,మునిరాజు,మునికుమార్,వెంకటేష్‌రాజు,లోకేష్,బాలాజీ పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆశీస్సులతో రాష్ట్రంలో చంద్రోదయం

-డాక్టర్ యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గడచిన ఐదు సంవత్సరాలుగా దుష్ట శక్తుల కబంధ హస్తాలలో నలిగిపోయిన తెలుగు నేలను కాపాడుకోవడానికి అలుపెరుగని పోరాటం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు అండగా నిలబడిన దుర్గాదేవి ఆశీస్సులతో రాష్ట్రంలో చంద్రోదయం అయ్యిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఎన్నికలలో అఖండ విజయం సాధించిన ఎన్డీయే కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు ఈరోజు విజయవాడ సమీపంలోని కేసరపల్లి అనే ప్రాంతం వద్ద దేశ, విదేశీ ప్రతినిధుల సమక్షంలో, ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తల నడుమ ఉదయం 11:27 నిమిషాలకు ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం రాష్ట్ర చరిత్రలో మరపురాని ఘట్టం అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ సరిగ్గా ప్రమాణస్వీకారం జరిగే సమయానికి ఇంద్రకీలాద్రి పైన వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తి నుండి తీసుకొచ్చిన పాలకోవాను భక్తులకు పంచి పెట్టడం జరిగిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి యొక్క పిచ్చి తుగ్లక్ చేష్టలతో అతలాకుతలం అయిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవితను స్వర్ణమయం చేయడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు మెండుగా అందించమని కనకదుర్గమ్మ తల్లిని వేడుకున్నట్లు నెమళ్ళూరు బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, శివ, రాప్తాడు నియోజకవర్గ నాయకులు నాగరాజు, పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం చంద్ర బాబు లక్ష్యం

- చిట్టేటి పెరుమాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసే సమయం లో సూళ్లూరుపేట పట్టణం లో పండుగ చేసుకున్నారు,స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, ఇందిరానగర్ వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అందరు కలిసి సందడి చేశారు ,ఒక ప్రక్క భారి సంఖ్యలో బాణసంచా కాలుస్తూ మరో ప్రక్క పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ తిరుపతి జిల్లా నాయకులు చిట్టేటి పెరుమాలు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ చేతులు మీదుగా కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టారు, ఈ సందర్భముగా పెరుమాళ్ మాట్లాడుతూ ప్రజలు అందించిన గెలుపు మరింత బాధ్యతను పెంచిందని ,ఇక పై అభివృద్ధి లక్ష్యంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు ముందుకు పోతారని అన్నారు ,ఈ కార్యక్రమంలో పాల్గొనినవారిలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ ,అలవల శ్రీనివాసులు , సూళ్లూరుపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మేడా సాయి, నారాయణ, బట్ట సుబ్రహ్మణ్యం యాదవ్, యామనబోయిన చెంగయ్య , సూళ్లూరుపేట నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీ కుదిరి పెంచలయ్య , మునిసిపల్ కౌన్సిల్లర్ ఈదూరు వెంకటస్వామి ,బూత్ ఇంఛార్జిలు కొండలరావు, చెంగయ్య,శ్రీధర్, బండ్ల యుగంధర్,పిండి కృష్ణమూర్తి,పాముల శ్రీనివాసులు,మునిశేఖర్,ప్రసాద్,మణిపాల్,చెంచురామయ్య,కుప్పంపాటి నాగరాజు,ఆర్ట్ శ్రీను,తెలుగుదేశం పార్టీ యువనాయకులు ఆలిభాయ్,దాసరి శశిధర్,తాతపూడి ఇమాని,శేఖర్,తెలుగు యువత సభ్యులు వినోద్,హరీష్ నాని,పాకనాటి మస్తాన్ యాదవ్,సత్యనారాయణ రాజు,శంకర్,రాజేష్,వినోద్,విజయ్,తెలుగు మహిళలు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

చంద్రబాబు పదవి ప్రమాణంతో ఆంధ్రప్రదేశ్లో నవశక పరిపాలనకు నాంది

- టిడిపి నేత లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి పదవి ప్రమాణం చేయడంతో ఏపీలో నవ శఖ స్వర్ణయుగ పాలనకు నాంది పలికారని ఇక రాష్ట్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని టిడిపి నేత లక్కమనేని మధుబాబు అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారాం సందర్భంగా పట్టణంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా లక్కమనేని మధుబాబు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి అరాచక అవినీతి పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనకబడిపోయిందని వైసీపీ ప్రభుత్వంలో ఏ సామాజిక వర్గం కూడా సంతృప్తిగా లేదని, ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యంగా ప్రతి పేదవాడు వైసిపి ప్రభుత్వం పెంచిన పన్నులు చివరకు చెత్త పనులు కట్టలేని దీనస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంతో నేటితో ప్రజలు కష్టాలు తీరిపోనున్నాయని. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన తండ్రి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి బాటలో పయనించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసి అవినీతి రహిత ప్రజారంజక పరిపాలన అందిస్తారని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను తయారు చేసి ఉన్నారని అన్ని వర్గాల ప్రజలకు రైతులకు, మేలు చేసే విధంగా ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లపై ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి జవాబుదారితనంతో కూడిన స్వాపరిపాలన అందించి తన తండ్రి మాజీమంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి రికార్డును సమం చేసి మరో 30 ఏళ్ల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులుగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని రాస్ వృద్ధశ్రమం లోని వృద్ధులకు బుధవారం ఆర్వేవిబి పేట పంచాయతీ కలికిరి ఇండ్లు గ్రామానికి చెందిన గోవిందరెడ్డి వరలక్ష్మి దంపతులు కలిసి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం మహోత్సవ శుభ సందర్భంగా వృద్ధులకు అన్నదానం,స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన గంగ జాతర

విశాలాంధ్ర – సోమల : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం లో గంగ జాతర ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ క్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న గంగ జాతరను నంజంపేట ,పొదల కుంట పల్లి ,సూరయ్య గారి పల్లి ,ఇరికి పెంట తదితర గ్రామాల్లో గ్రామస్తులు భక్తులు అమ్మవారికి పొంగల్లు ,దివ్వెల ను తయారు చేసి ఆయా గ్రామ దేవతల కు సమర్పించారు. అనంతరం సోమల పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం అమ్మవారు సాయంత్రం వరకు కొలువు తీరి భక్తులు కు దర్శనం ఇచ్చారు.అసాది వారి పాటలతో అమ్మవారిని సంతోష పరచి జల్దికి పోవడానికి మంగళ వాయిద్య లతో ,బాణా సంచాల తో అంగ రంగ వైభవంగా చర్యలు తీసుకున్నారు.మండలం లో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది .సంతోషంగా బంధు మిత్రులు తో గ్రామాలు పులకించిపోయాయి.

చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని టీవీల్లో వీక్షణ

ప్రజల సౌకర్యార్థం ఎంపీడీవో ఆఫీసులో ప్రొజెక్టర్ ఏర్పాటు

విశాలాంధ్ర –గంగాధర నెల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ ప్రమాణ స్వీకారాన్ని స్థానిక ప్రజలు వీక్షించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రొజెక్టర్ ని అధికారులు ఏర్పాటు చేశారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆయనతోపాటు మంత్రివర్గ నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. వీటన్నిటిని ప్రజలు విజయవాడలో చూసేటందుకు వీల్లేదు అంత దూరం ఖర్చు పెట్టుకుని ప్రయాణాలు చేసేందుకు ప్రజలకు భారం అందు ఉద్దేశంతోనే ఎంపీడీవో కార్యాలయంలో పరిధిలోని పలు సచివాలయాల్లో టీవీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధాకర్, ఏపీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అంజాద్ బాషా, వీఆర్వో ఫాతిమా, సచివాలయం అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొని వీక్షించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారమహోత్సవాన్ని తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర – పాకాల : బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని పాకాల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీవీ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు.విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ఉదయం 11:27 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు.రాష్ట్ర గవర్నర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేయించారు.చంద్రబాబుతో పాటు నారా లోకేష్,పవన్ కళ్యాణ్ తదితర రాష్ట్ర మంత్రులు కూడా ప్రమాణం చేశారు.పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిధులు గా పాల్గొనగా కేంద్ర మంత్రులు,సినీ ప్రముఖులు పలువురు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి పాకాల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో టీవీ ద్వారా ప్రసారమైన చంద్రబాబు పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు,డ్వాక్రా మహిళలు,అధికారులు తిలకించారు.

బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుల రాజీనామా

విశాలాంధ్ర – చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యులు రాజీనామా చేశారు ధర్మకర్తలి మండలి సభ్యులుగా ఉన్న బుడ్డమ్మ భారతి హైమావతిలు బుధవారం తమ రాజీనామా పత్రాలను ఈవో చంద్రమౌళికి అందించారు వైకాపా పరాజయం పాలైన సందర్భంగా నైతిక విలువలు పాటిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు ఇప్పటికే ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి మరో ధర్మకర్త మండలి సభ్యుడు రాజేష్ లు రాజీనామా చేసి ఉన్నారు.

ఆనందోత్సాహాల మధ్య కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర – చౌడేపల్లి : ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జనసేన అని మంత్రిగా మరో 23 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమినేతలు ఆనందోత్సాహాల మధ్య సంబరాలు చేసుకున్నారు కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద నారా చంద్రబాబు నాయుడు అనే నేను అనగానే మండలంలో సంబరాలు మిన్నంటాయి స్థానిక బస్టాండులో భారీ కేకులు కట్ చేసి అందరికీ పెంచి పెట్టారు అదేవిధంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు బాణాసంచా పేల్చితూ తమ అభిమానాన్ని చాటుకున్నారు మండలంలో గల సచివాలయాలు ఆర్.బి.కె కేంద్రాలలోనూ ఎల్ఈడి స్క్రీన్ లపై వస్తున్న ప్రసారాలను ప్రజలందరూ ఏకాగ్రతతో వీక్షించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు నాయకులు పూల చంద్రమౌళి గడ్డంవారిపల్లి వెంకటరమణ జంపాల శ్రీనివాసులు కార్తీక్ నారాయణరాజు అర్జున్ దొరస్వామి రెడ్డి ఆమనవట్టి శంకర భాస్కర్ రెడ్డి మనోహర్ గందోడి ప్రవీణ్ కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరుః మండలంలోని బాలగంగనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ దొరస్వామిరాజు బుధవారం గుండెపోటుతో మరణించారు.ఈయన నాలుగు సార్లు సర్పంచ్ గా 1970 నుంచి 1990 వరకు పదవిలో ఉన్నారు. ఈయన కుమారుడు దేవరాజు బాలగంగనపల్లె సర్పంచ్ గా, ఆత్మ చైర్మన్ గా పదవిలో కొనసాగారు. దొరస్వామి రాజు మూడవ కుమారుడు అమెరికా లో ఉన్నందున అతను చేరుకోవడానికి గురువారం రాత్రి కి అవుతుందని, అందువల్ల దొరస్వామిరాజు మృతదేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు దేవరాజు పేర్కొన్నారు.

ఘనంగా పెద్దకొండామర్రి లో గంగ జాతర

విశాలాంధ్ర – చౌడేపల్లి : పెద్దకొండా మర్రి లో బుధవారం ఘనంగా గంగ జాతరను నిర్వహించారు రెండు రోజులపాటు జరిగిన జాతరలో పలు కార్యక్రమాలు జరిగాయి మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు తమిళనాడు కర్ణాటక నుంచి వివిధ కళాకారులు తరలివచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ జాతరకు హైలెట్గా వారి నృత్యాలు నిలబడ్డాయి తెల్లవారుజామున మహిళలచే దీపారాధన విశేష దర్శనము జరిగాయి. ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ జాతరను గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు జాతరను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రతి వీధిలోను మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ రంగురంగుల పూలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని చూసేందుకు ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు గ్రామస్తులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

సీఎం ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన అధికారులు

విశాలాంధ్రు– సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళూరుపేట లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సీఎం చంద్రబాబు నాయుడు, ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారాలు వీక్షణకు ఎల్ఈడి ఏర్పాటు చేశారు. ఈ వీక్షణకు సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని, సులూరుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ, సులూరుపేట మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టేటి పెరుమాలు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వీక్షించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ అభిమానులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ సమయం నందు బాణాసంచా కాల్చడం ,కేకులు కట్ చేయడం కార్యక్రమాన్ని నిర్వహించారు.

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంతో

తలనీలాలు సమర్పించిన నాయకుడు



విశాలాంధ్ర– గుడిపాల: గుడిపాల మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్తు శంకర్ చౌదరి ఈరోజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామికి తలనీలాలు సమర్పించిన మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ముత్తు శంకర్ చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాక్షస పరిపాలన మనందరం చూసామనీ గతంలో 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అయిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రిని గద్దె దించి శ్రీరామ చంద్రుడు వంటి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవ్వాలని అంతవరకూ తలనీలాలు తీయని ఆరోజే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వరసిద్ధి వినాయకునికి మొక్కుకున్నానని నా కోరిక తీర్చినందుకు తిరిగి నేను తలనీరాలు సమర్పించిన తరువాత నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి

ప్రమాణ స్వీకారం వీక్షణం

విశాలాంధ్ర – సోమల: రాష్ట్రంలో ఎన్.డి.ఏ.కూటమి అనూహ్య రీతిలో విజయం సాధించి బుధవారం నాడు ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ని ప్రజలు ఈ అపూర్వ సంఘటన వీక్షించేందుకు సౌకర్యం లేని అభిమానులకు ,ప్రజలకు ఆయా మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలలోవీక్షించడాని కి వీలు కల్పించారు.ఈ క్రమంలో సోమల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన స్థానిక నాయకులు తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో నారాయణ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకి , నారా లోకేష్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీవీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : 2024 ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడుని బుధవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి.నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ విజయం ఎన్నికల్లో కష్టపడి పనిచేసి ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలది అని, తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజయపదంలో, అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని, అందుకు మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని వారు సూచిం చారు. అలాగే ఎస్.సి.వి. నాయుడు కి అప్పజెప్పిన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు విజయం సాధించడం, శ్రీకాళహస్తి నియోజక వర్గంలో భారీ మెజారిటీ రావడం తనకు సంతోషాన్ని కలిగించిందని ఎస్.సి.వి. నాయుడు ని నారా

చంద్రబాబు నాయుడు అభినందించారు.

గంగమ్మ జాతర్లకు చెవిరెడ్డి సారె సమర్పణ

-సాదరంగా స్వాగతం పలికిన గ్రామ పెద్దలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సారె సమర్పణ చేశారు. బుధవారం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీలో జరుగుతున్న గంగమ్మ జాతరకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకమలతో కూడిన సారెను తీసుకు వెళ్లి అమ్మవారికి సమర్పించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులు చెవిరెడ్డికి సాదర స్వాగతం పలికి నడివీధి గంగమ్మ దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారికి హారతి ఇచ్చిన చెవిరెడ్డి అక్కడి మహిళలకు నమస్కరిస్తూ సరదాగా మాట్లాడి వచ్చారు. అలాగే మల్లంగుంట గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరకు సారె తీసుకువెళ్లిన చెవిరెడ్డికి అక్కడి వైసీపీ సీనియర్ నాయకుడు ఉపేంద్రరెడ్డి, అజయ్ రెడ్డి లు సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారి ప్రసాదాలను అందించారు. తిరుపతి గంగమ్మ జాతర ముగిసిన తరువాత తిరుపతి చుట్టు పక్కల గ్రామాల్లో జరిగే జాతర్లకు చెవిరెడ్డి ప్రతి ఏటా సారె సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే ఆయన గంగమ్మ జాతర్లకు సారె తీసుకువెళ్లి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఆసక్తిగా తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర- చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా బుధవారం పదవీ ప్రమాణ స్వీకారోత్స మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు ఆసక్తిగా తిలకించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వివి సూర్య సాయి, తహసిల్దార్ మారుతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు. విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ఉదయం 11:27 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు పదవి ప్రమాణం చేశారు. రాష్ట్ర గవర్నర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేయించారు. చంద్రబాబుతో పాటు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తదితర రాష్ట్ర మంత్రులు కూడా పదవీ ప్రమాణం చేశారు. పదవి ప్రమాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనగా కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు పలువురు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పదవి ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో పాలనాధికారి కె.వి. రవిచంద్ర ఆధ్వర్యంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొనగా, బాబు స్వగ్రామం నారావారిపల్లి లో సర్పంచ్ బొబ్బ లక్ష్మీ ఆధ్వర్యంలో డి ఆర్ డి డి ఏ పి డి, ఎంపీడీవో, తాసిల్దారు, వెలుగు ఏపీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. పనపాకం పంచాయతీ కార్యాలయంలో ఇఓ(పిఆర్ అండ్ ఆర్డి), ఎపిఓ ఎమ్ జి ఎన్ఆర్ఈజీఎస్ వందలాది మంది ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ప్రసారమైన చంద్రబాబు పదవి ప్రమాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు, డ్వాక్రా సంఘం మహిళలు,అధికారులు తిలకించారు. విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద ఉదయం 11 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై పదవి ప్రమాణ స్వీకార మహోత్సవంతో ముగిసింది.

చెంచమ్మ జాతరకు దొడ్ల కరుణాకరరెడ్డి సారె సమర్పణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట చెంచువారి కాలనీ జరుగుతున్న నడివీధి చెంచమ్మ జాతర కి టీడీపీ నాయకులు దొడ్ల కరుణాకర్ రెడ్డి సారె అందించారు. అనంతరం చెంచమ్మకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా చెంచమ్మ అమ్మవారికి పొంగల్ పెట్టి అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని చెంచమ్మ అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.అనంతరం దొడ్ల కరుణాకర్ రెడ్డి ని తిరుపతి రూరల్ మండలం జడ్పీటీసీ రత్నమ్మ,వరాలు పూలమాల వేసి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చెంగల రామానాయుడు, శ్రీనివాసులు రాయల్, రేవంత్, కె. భాస్కర్ రెడ్డి, సతీష్, శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రులకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామమోహన్ నాయుడుకు బుధవారం విజయ వాడలో కలసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీ శ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రులుగా నియమిం పబడిన అచ్చెన్నాయుడు, రామమోహన్ నాయుడును ఆయన అంతకు ముక్కంటి

శేషవస్త్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

కేంద్రమంత్రి రామమోహన్ నాయుడుకు సన్మానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: కేంద్ర పౌర విమాన యానశాఖ మాత్యులుగా ఇటీవల నియమింప బడిన కింజరాపు రామమోహన్ నాయుడును బుధవారం అమరావతిలో శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు రంగినేని చెంచయ్యనాయుడు సన్మానించారు. ఆయనను దుశ్శాలు వతో సన్మానించడంతో పాటు పుష్పగుచ్ఛం అందచేసి శుబాకాంక్షలు తెలిపారు. కింజరాపు రామమోహన్ నాయుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రంగినేని చెంచయ్యనాయుడు ఆకాంక్షించారు.

మురుగునీరు నిల్వతో దాసుకుప్పం కంపు కంపు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం దాసు కుప్పం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో కంపు కొడుతోంది.ప్రధానంగా గ్రామ సచివాలయానికి సమీపంలో ప్రధాన మెయిన్ రోడ్డుకు పక్కనే మురుగునీరు నిల్వ ఉంటుంది.ఇక్కడ మెయిన్ రోడ్డుకు ఇరువైపుల పలు దుకాణాలు,నివాస సముదాయాలు ఉన్నాయి.ఇదే గాక చికెన్ విక్రయ కేంద్రాలు కూడా నడుస్తుండడంతో వాటికి సంబంధించిన వ్యర్థాలతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా నిల్వ ఉన్న మురుగు నీటిలో కలిసిపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతోంది.పైగా మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్న కాల్వలోకి వచ్చి పడుతున్న మురుగునీరు నిల్వ ఉండకుండా పారడానికి మార్గాలు లేకపోవడంతో కంపుకు నిలయంగా ఈ ప్రాంతం నెలకొంటుంది.ఈ నేపథ్యంలో స్థానికులు ఇక్కడ ముక్కులు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంటుంది. దీంతోపాటు మురుగునీరు కదలక నిల్వ ఉండటం వల్ల దోమలకు మారుతుంది.పైగా దాసుకుప్పం గ్రామంలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగునీరు వీధుల్లో పారుతుంది.గ్రామ సచివాలయానికి కూతవేటు దూరంలో మెయిన్ రోడ్డుకు పక్కనే మురుగునీరు నిల్వ ఉన్న సంబంధిత అధికారులు దీనిపై ప్రేక్షక పాత్ర వహించడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.పారిశుధ్యంపై దృష్టి సారించాల్సిన అధికారులు తద్భినంగా వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.పైగా గ్రామంలో చెత్తాచెదారాన్ని తొలగించడానికి గతంలో మూడు చక్రాల

సైకిల్ బండ్లను ప్రభుత్వం పంపిణీ చేసింది.అయితే అవి మరమ్మతుకు గురి కావడంతో వాటిని దాసుకుప్పం బస్సు షెల్టర్లో పడేశారు.గత ఏడాదిగా ఇవన్నీ మూలన పడడంతో నిరుపయోగంగా మారింది.గ్రామంలో పోగవుతున్న చెత్తను ప్రతిరోజు సంబంధిత గ్రీన్అంబాసిడర్ మూడు చక్రాల సైకిల్ ద్వారా బృందావనానికి తరలిస్తూ వచ్చారు.అయితే గ్రీన్ అంబాసిడర్లకు సైతం వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడంతో వారు పనిచేయడం మానేశారు. తద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు దీనిపై స్పందించి దాసుకుప్పం సచివాలయానికి సమీపంలో మెయిన్ రోడ్డుకు పక్కనే పారకుండా నిల్వ ఉన్న మురుగు నీరు సాఫీగా వెళ్లేలా తగు చర్యలు తీసుకొని పారిశుద్ధ్యని మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.